తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
12 మార్చి 2026
Follow :



# ఘనంగా మిట్టకంకల్‌లో అభయాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం

- గ్రామాభివృద్ధి, ఐకమత్యం కోసం ప్రార్థనలు

**పూడూర్, మార్చి 11 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామంలో శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రావుల గోపాల్, మాజీ సర్పంచ్ మొగ్రి శ్యాం కుమార్, ఉప సర్పంచ్ మొగ్రి బందయ్య, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువజన నాయకుల సహకారంతో మైలాసోధర్మంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయాన్ని సందర్శించారు.

గ్రామంలో పాడిపంటలు బాగుండాలని, అందరూ ఐక్యమత్యంతో జీవించాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని భగవంతుని వేడుకున్నారు. మిట్టకంకల్ తన జన్మస్థలమైన సొంత గడ్డపై మూడు సంవత్సరాల క్రితం స్వయంగా అభయాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించిన విషయం విశేషం. ఈ ఉత్సవాన్ని ఆనంద డోలీకలతో, భక్తి ఉత్సాహంతో జరుపుకోవడం గ్రామస్తులందరికీ ఆనందాన్ని కలిగించింది. గ్రామ మహిళలు, యువత, బాలబాలికలు మొత్తం గ్రామం ఒక్కటై పాల్గొని స్వామి విగ్రహానికి అలంకరణ చేసి, 'జై అభయాంజనేయ స్వామి.. జై శ్రీరామ్' నినాదాలతో పూజలు చేశారు. సర్పంచ్ రావుల గోపాల్, మాజీ సర్పంచ్ మొగ్రి శ్యాం కుమార్, ఉప సర్పంచ్ మొగ్రి బందయ్య ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. గ్రామ పెద్దలు, మహిళామణులు గ్రామ ఐక్యతను చాటుతూ అభయాంజనేయ స్వామి దయ, ఆశీర్వాదం ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలమని, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని, అన్నదమ్ముల్లా, అక్కచెల్లెళ్లలా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏ కార్యక్రమం జరిగినా మంచిని పంచుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు, పెద్దలు తనకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అతిథులకు సన్మాన కార్యక్రమం కూడా జరిగింది. అన్నదానం, అభయాంజనేయ స్వామి ప్రసాదం పంపిణీ చేశారు. హైదరాబాద్ నుంచి బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్‌కే సాయన్న ముదిరాజ్, సినీ డైరెక్టర్ మురళి, శేరిలింగంపల్లి సాయిబాబా దేవాలయం ముఖ్య పూజారి రాఘవేంద్ర శర్మ తదితరులు పాల్గొని పూజలు చేసి అందరినీ ఆశీర్వదించారు. గ్రామ అభయాంజనేయ స్వామి పూజారి, సర్పంచ్ రావుల గోపాల్, మాజీ సర్పంచ్ మొగ్రి శ్యాం కుమార్, ఉప సర్పంచ్ మొగ్రి బందయ్య, బేరి ఆంజనేయులు యాదవ్, బేరి కృష్ణ యాదవ్, వడ్డె లక్ష్మయ్య, ఎల్లయ్య, రమేష్, యూత్ అధ్యక్షులు బేరి ఆంజనేయులు యాదవ్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలందరూ పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.



# తైక్వాండోలో సత్తా చాటిన కొడంగల్ విద్యార్థులు

- ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత విజయం
- విద్యతో పాటు ఆత్మరక్షణ విద్య అత్యవసరం: అధికారులు

**కొడంగల్, మార్చి 11 (జనం సాక్షి):** నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్, కొడంగల్‌లో ఇంటర్ స్కూల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు. మాస్టర్ గంటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు కొడంగల్ ఎస్ఐ జి.వి.కే సత్యనారాయణ, వికారాబాద్ జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మాస్టర్ మనోహర్, స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ రాజ్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.తైక్వాండో ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక ఆరోగ్యం, సమన్వయం, ఆత్మరక్షణ సామర్థ్యాలు పెంపొందుతాయని ఎస్ఐ జి.వి.కే సత్యనారాయణ, మాస్టర్ మనోహర్, గంటి సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ మనోహర్‌కు కొడంగల్ తైక్వాండో మాస్టర్ గంటి సురేష్ కుమార్, ఎస్ఐ జి.వి.కే సత్యనారాయణ చేతుల మీదుగా 'బెస్ట్ మాస్టర్ అవార్డ్' ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలను అభినందించిన అధికారులు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని పాఠశాల యాజమాన్యాన్ని ప్రోత్సహించారు.

# కాంప్లెక్స్ స్థాయి క్విజ్‌లో సత్తా చాటిన విద్యార్థులు

## 64 పాయింట్లతో ప్రథమ స్థానం

**ధారూర్, మార్చి 11 (జనం సాక్షి):** కుక్కింద కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీల్లో 64 పాయింట్లతో నాగసముందర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ప్రభోధ్, వినీష్, వినోద్, ఇమ్రాన్, మణికంఠ, బిందు లతో కూడిన బృందం అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తెచ్చింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దొళ్ల పాండురంగా రెడ్డి, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు మొరంగపల్లి అశోక్ మరియు ఉపాధ్యాయులు యాదమ్మ, అరుణ, శాంతమ్మ, సరిత, అరుణ ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి విజయాలు ఇంకా సాధించాలని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లక్ష్యంగా ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ విజయం కుక్కింద కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది.

### ఆర్టీసీలో సమ్మె జరగకుండా

# ప్రభుత్వంలో విలీనం చేయాలి

- ఎన్నికల హామీ నెరవేర్చాలి: హనుమంతు ముదిరాజ్
- బకాయిలు చెల్లించినా విలీనం, వేతన సవరణ పక్కన పెట్టారు
- ముఖ్యమంత్రి, రవాణా మంత్రికి TJMU విజ్ఞప్తి



పరిగి, మార్చి 11 (జనం సాక్షి): ఆర్టీసీలో సమ్మె జరగకుండా ప్రభుత్వంలో విలీనం చేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు విజ్ఞప్తి చేశారు. గత నెల 24న ఇందిరా పార్క్ వద్ద ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం, వేతన సవరణ, యూనియన్ల అనుమతి, ఇతర సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేశారని గుర్తుచేస్తూ సమ్మె నివారించాలని డిమాండ్ చేశారు.

2017లో యూనియన్ ఆవిర్భావ సందర్భంగా ఆర్టీసీను ప్రభుత్వంలో విలీనం చేయాలనే నినాదంతో యూనియన్ స్థాపించి 2019లో 97 డిపోల్లో కార్మిక చైతన్య యాత్ర నిర్వహించి సమ్మె నోటీసు ఇచ్చారని హనుమంతు ముదిరాజ్ వివరించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్‌కు పంపగా గెజిట్ విడుదలైనా కేసీఆర్ స్వార్థంతో డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ ఆపి మోసం చేశారని ఆరోపించారు. 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వంలో విలీనం, వేతన సవరణ, బకాయిలు చెల్లింపు, యూనియన్ల అనుమతి ఇస్తామని వాగ్దానం చేసినా అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా సమస్యలు పరిష్కరించలేదని విమర్శించారు. కొన్ని ఆర్థిక సమస్యలైన 2017 వేతన సవరణ, 2013 బాండ్ డబ్బులు, సీసీఎస్ బకాయిలు చెల్లించినా ముఖ్యమైన ప్రభుత్వంలో విలీనం, వేతన సవరణలు చేయకపోవడం దారుణమని హనుమంతు ముదిరాజ్ అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు వెళ్లకుండా వెంటనే సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ మాట నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# టీఆర్ఎస్ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక



**మోమిన్‌పేట్, మార్చి 11 (జనం సాక్షి):** గ్రామ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన సర్పంచ్ లలిత జైపాల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో మోమిన్‌పేట్ మండలం సయ్యద్ అలీపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ లలిత జైపాల్‌తో పాటు ఉపసర్పంచ్ మహేశ్వరి, మహిపాల్, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరెడ్డి, సాయి వెంకట్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, ప్రభాకర్, ఆశయ, ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని కండువా కప్పుకున్నారు. టీఆర్ఎస్ పార్టీలో నిధులు రాకపోవడంతో గ్రామ అభివృద్ధి పనులు స్తంభించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆశతో కాంగ్రెస్‌లో చేరినట్లు చేరిన నాయకులు తెలిపారు. గ్రామ అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేసి సమస్యలు పరిష్కరిస్తానని సర్పంచ్ లలిత జైపాల్ పేర్కొన్నారు. పార్టీకి అనుగుణంగా నడుచుకుంటూ గ్రామ ప్రజల సమస్యలు తీర్చడంలో కృషి చేస్తామని ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు ప్రకటించారు.

శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి కండువాలు కప్పి సన్మానించారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఇకపై నిధులు, పనులు సకాలంలో పూర్తి అవుతాయని చేరిన నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడంలోభాగస్వాములు కావాలి

### చైత్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయం
### చీమలదరి గ్రామ సర్పంచ్ కల్పనా హరీష్ కుమార్ రెడ్డి



**మోమిన్ పేట (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి నిరుపేదలకు నాణ్యమైన విద్య అందించే విధంగా సహకరించాలని చీమలదరి గ్రామ సర్పంచ్ కల్పన హరీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని చీమల దరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు ఉచిత నోటు పుస్తకాలు బూట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కల్పన హరీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చైత్ర ఫౌండేషన్ ద్వారా గత మూడు సంవత్సరాల నుండి పాఠశాలలకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం శుభ పరిణామం అని అన్నారు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు ఆయన అభినందించారు ఈ కార్యక్రమ ంలో గ్రామ ఉపసర్పంచ్ రామ్ చంద్రయ్య చైత్ర ఫౌండేషన్ నిర్వాహకులు చిరంజీవి రమేష్ తరుణ్ గ్రామ సర్పంచ్ మరియు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు గ్రామ పెద్దలు బంటు నవీన్ కుమార్ అశోక్ సురేందర్ బుగ్గయ్య పరమయ్య బందయ్య కావలి నరసింహులు చాకలి సాయి పెద్ద గొల్ల సురేష్ మ్యాతరి రాఘవేందర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకొని మెరుగైన ఫలితాలు సాధించాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్




**కోట్ పల్లి (జనంసాక్షి) :** విద్యార్థులు కష్టపడి చదువుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ పేర్కొన్నారు. బుధవారం కోట్ పల్లి మండ ల్‌లో అన్ని హై స్కూల్ విద్యార్థులకు సుమారు (900)ఎగ్జామ్స్ ప్యాడ్స్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కోట్ పల్లి హై స్కూల్. కేజీవీపీ కోట్ పల్లి. మోత్కూపల్లి. బర్వాద్. రాంపూర్. ఎన్నారం బీఆర్ఎస్ నాయకులు గ్రామాలకు పంపిణి చేయటం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ మాట్లాడుతూ....... భయంతో కాకుండా ఇష్టపడి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రైతు బంధు మజీ అధ్యక్షులు మల్లేశం. ఎయంసి మజీ చెర్మన్ మహేందర్ మజీ వైస్ ఎంపీపీ నర్సింలు .శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు. రవి గౌడ్.ఎస్సీ అధ్యక్షులు లక్ష్మణ్. తలారి సంతు కుమార్.దిలీప్.నరేష్.యాకుబ్ గ్రామ అధ్యక్షులు. అశోక్ గ్రామ అధ్యక్షులు. మైనోదిన్ గ్రామ అధ్యక్షులు. వెంకట్ రెడ్డి. లక్ష్మణ్.దేవా దాస్. పురుషోత్తం సంగారెడ్డి. వెంకటేష్. మసోదిన్. నాయకులు పాల్గొన్నారు.

## అంతారంలో స్వచ్ఛత కార్యక్రమం



**చేవెళ్ల, (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో బుధవారం సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉపసర్పంచ్ కావలి వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు పాల్గొని రహదారులు, కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పంచా యతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.7

# నేటి సమాజంలో మహిలా ఉద్యమాల స్ఫూర్తిని నేరుగారిస్తున్నారు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం. పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం వినోద




**నిజాంపేట్ మార్చి 11 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం ప్రగతి నగర్‌లో బుధవారం సిఐట ియు బాచుపల్లి కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సుందరయ్య భవన్‌లోని నిర్వహించిన సదస్సులో సిఐటియు బాచు పల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతి థిగా ఐద్వా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం. వినోద మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మహిళల సుదీర్ఘ పోరాటాల ఫలితమని తెలిపారు. 1901లో కోపెన్‌హేగన్‌లో జరిగిన సోష లిస్ట్ మహిళల సదస్సులో క్లారా జెట్కిన్ ప్రతిపాద నతో మహిళా దినోత్సవం ప్రారంభమైందన్నారు. న్యూ యార్క్ గార్మెంట్ కార్మికుల పోరాటాలు, మహి ళా కార్మికుల భారీ ప్రదర్శనలు మహిళా ఉద్యమా లకు నాంది పలికాయని తెలిపారు. అయితే నేడు పాలకులు, కార్పొరేట్ సంస్థలు మార్చి 8ను వ్యాపార ప్రకటనలు, వస్తువుల అమ్మకాలకే పరిమితం చేస్తూ మహిళా ఉద్యమాల స్ఫూర్తిని నీరుగారుస్తున్నారని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తోందని, మహిళలకు సమాన హక్కులు, సమాన పనికి సమాన వేతనం కల్పించడంలో విఫలమైందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై హింసలు పెరుగుతున్నప్పటికీ నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామిక మహిళలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రజా సంఘాల కన్వీనర్ వెంకటరామయ్య మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిం చడం వల్ల గ్రామీణ మహిళల జీవనోపాధిపై ప్రభా వం పడుతోందన్నారు. సిఐటియు బాచుపల్లి మం డల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు మహి ళలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. మహిళలకు సమాన హక్కులు, సమాన పనికి సమాన వేతనం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయ కులు ఇంద్ర సిఐటియు మండల కమిటీ సభ్యులు పెంటయ్య, పి.స్వామి, లింగమ్మ, నాగలక్ష్మి, మనీ, బుజ్జమ్మ, అలివేలు, శైలజ, శివమ్మ, నవ్య, చిట్టెమ్మ, నాగమ్మ, తిరుపతమ్మ, అలివేలు పాల్గొన్నారు.

## సిఐ మల్లికార్జున్ రెడ్డిని కలిసిన కౌన్సిలర్లు నాయకులు



**మొయినాబాద్ మార్చి 11 (జనంసాక్షి):** మొయినాబాద్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున్ రెడ్డిని మున్సిపల్ కౌన్సిలర్లు అమరేందర్ రెడ్డి చాకలి యాదగిరి నాయకులు నరేందర్ రెడ్డి నరసింహారెడ్డి మహేందర్ రెడ్డి నరేందర్ గౌడ్ తదితరులుమర్యాదపూర్వకంగా మొయినాబాద్ పోలీస్‌స్టేషన్లో కలిసి ఆయనను సన్మానించారు ఈ సందర్భంగా సిఐ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలో అందరూ సహకరించాలని తెలిపారు మొయినాబాద్ కు నూతనంగా సిఐగా రావడం జరిగిందని అన్నారు ప్రజలందరూ ఐకమత్యంగా ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ కార్యాలయం నుండి మోహినబాద్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై సిఐగా రావడం జరిగిందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ సీఐగా మల్లికార్జున్ రెడ్డి



**మొయినాబాద్, (జనంసాక్షి):** మొయినాబాద్ సీఐగా మల్లికార్జు్నెడ్డి బాధితులు చేపట్టారు. మొయినాబాద్ సిఐగా పనిచేస్తున్న జి పవన్ కుమార్ రెడ్డి సిపిఓ ఆఫీస్ కు బదిలీ కాగా మొయినాబాద్ నూతన సిఐగా మల్లికార్జు్నెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సిఐకి పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది అందరూ కలిసి స్వాగతం పలికారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, (జనంసాక్షి) :** కాప్రా డివిజన్ పరిధిలోని గోపాల్ రెడ్డి నగర్‌లో రూ.28 లక్షల నిధులతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రాంత ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రాంత ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**జిల్లేడుచౌదరి గూడ (జనంసాక్షి) :** మండల పరిధి తుమ్మలపల్లి గ్రామంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ చేపట్టే పనులు శుభ్రపరచడం జరిగింది ప్రకృతి వనంలో కలుపు తీయడం, వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం జరిగిందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్లు కార్యదర్శిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జీవీకే ఈఎమ్ఆర్ఐ ద్వారా 108 అత్యవసర సేవలు



**మొయినాబాద్ మార్చ్10, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగ చేపడుతున్న పథకలలో ఒకటైన 108 అత్యవసర సేవలు, ప్రజలకు నిరంతరం సేవలు సేవలందిం చటంలో ముందంజలో ఉన్నాయని జిల్లా మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. జిల్లాలోని, మొయినాబాద్ లోని స్థానిక 108 అంబులెన్సు వాహన సేవలను జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ సేవలపట్ల ఆరా తీశారు, అంబులెన్సు లోని పనిముట్లు, మందులు ,దస్త్రాలను పరిశీ లించారు.అత్యవసర పరిస్థితు ల్లో సేవలాందిం చటంలో జాప్యం చేయరాదనీ, వెంటనే స్పందించి వాహనం సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు తగు చికిత్స చేసి, దెగ్గరలోని ఆసుపత్రికి తరలిం చారని తెలిపారు.

ఈ సేవలను ముందంజలో నడి పించటంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సహ కారం ఎంతో ఉందని, ప్రభుత్వ సమన్వయంతో పని చేయ టం సంతోషంగా ఉందని తెలిపారు ,మొయినాబా ద్‌లోని స్థానిక 108 అంబులెన్సు వాహన సిబ్బందిని శ్రీకాంత్ , రాజేష్ , రంగారెడ్డి జిల్లా మేనేజర్ రాజబాబు లను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన జ్ఞాత్మకమైన విద్య అందుతుంది

- ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలలో ముద్దు
- మోమిన్ పేట సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్



**మోమిన్ పేట మార్చి 11 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందుతున్నందున ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని మోమిన్ పేట సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ పేర్కొన్నారు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని బుధవారం మోమిన్ పేట బాలికల ఉన్నత పాఠశాలలో జెకె ఎంఆర్ ఫౌండేషన్ తరపున గత సంవత్సరం మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన టువంటి ఫాతిమా నూరిన్ ఎం సంజన రహిమాన్ విద్యార్థిని విద్యార్థులకు మోమిన్ పెట్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆశిరెడ్డి ఆధ్వర్యంలో మోమిన్ పేట సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ చేతుల మీదుగా అదే విధంగా నూతన ఎంఈఓ నరసింలు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కె మల్లయ్య ఈ. చంద్రయ్య సార్ స్వరూపా టీచర్ శశికళ మంగమ్మ టీచర్ లక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది అదేవిధంగా నూతన ఎంఈఓ బాధ్యతలు చేపట్టినటువంటి నర్సింలు కి భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆశిరెడ్డి సన్మానం చేయడం జరిగినది.

## శ్రీ రామ మందిరం పునర్నిర్మాణానికి లక్ష విరాళం

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి):** శ్రీ రామ మందిరం పునర్నిర్మాణాన ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు. ఆలయ పునర్నిర్మాణానికి తనవంతుగా లక్ష రూపాయలను ప్రకటించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.తాండూరు పట్టణంలోని ఇంద్ర నగర్ లో గల ఏకైక రామ మందిరం పునర్నిర్మాణంలో భాగంగా. ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు పున ప్రతిష్టపన కార్యక్రమం. అలాగే 27వ తేదీన శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికీ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందిస్తూ ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరవుతా నని తెలిపారు. అదేవిధంగా పునర్నిర్మాణంలో భాగంగా ఒక లక్ష రూపాయలను తనవంతు విరాళాన్ని ప్రకటించారు. ఈనెల 23 నుండి 27వ తేదీ వరకు ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపన తో పాటు 27వ తేది శ్రీరామనవమి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతోందని. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రముఖులు వ్యాపారవేత్తలు ప్రజలు భక్తులు ప్రతి ఒక్కరూ భారీ ఎత్తున పాల్గొని తమ వంతు సహాయ సహకారాలను అందించి శ్రీరామచంద్రుని ఆశీస్సులు పొందగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, (జనంసాక్షి):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజా పాలన-ప్రగతి కార్యాచరణ ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని 8, 9 పామెనా, దామర్గిద్ద వార్డు కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి, తాల్లపల్లి నర్సింహులు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగి రెడ్డి, నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి మాట్లాడుతూ...పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వీధులల్లో ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 99 ప్రజాపాలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండారు ఆగి రెడ్డి, పెంటయ్య గౌడ్, పడాల ప్రభాకర్, మధుసూధన్ రెడ్డి, మధుసూధన్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు, వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబు మియా మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



**వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

**మోమిన్ పేట (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు అబ్దుల్ రజాక్ బాబు మియా మరణం పార్టీకి తీరనిలోటని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు బుధవారం మోమిన్ పేట్ మండల పార్టీ రైతు బందు మాజీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తండ్రి అబ్దుల్ రజాక్ బాబు మియా ఇటీవల మరణించడంతో బిఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వెంట మండల పార్టీ అధ్యక్షుడు డి వెంకట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సర్పంచ్ పటేల్ శ్రీకాంత్ గౌడ్ జాతీయ అవార్డు గ్రహీత నాసంపల్లి నర్సింహారెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి అబ్దుల్ రహీం అబ్దుల్ జుబేర్ మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా పథకాలు



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** పేద కుటుంబాల ఆడ బిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికంగా అండగా నిలిచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంగా మారాయని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహి ంచిన కార్యక్రమంలో మొత్తం 842 మంది లబ్ధిదా రులకు రూ.8 కోట్లు 42 లక్షలు 97,672 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేం దుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బొమ్ము రాము లు, ఆర్ఐలు, కార్యాలయ సిబ్బంది, నేత సయ్యద్ ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ జలమండలి మేనేజర్‌కు రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** మణికొండ జలమండలిలో నూతనంగా మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మాజిద్ ని మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.ఈ సందర్భంగా అధికంగా మంచినీటి బిల్లుల పై, అర కొక నీటి సరఫరా తో పాటుపలు సమస్యలపై ఆయన పరిష్కరించాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, గంగాధర్, శివగంగ పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ కాంశ్య విగ్రహానికి సంకూరి జయ ప్రకాష్ విరాళం



**రాజేంద్రనగర్,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమానికి అంకితమయిన మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు గుర్తింపుగా 25 అడుగుల కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇందిరాగాంధీ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సంకూరి జయ ప్రకాష్ అన్నారు. ఎల్‌బి నగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తపేట చౌరస్తాలో ఏర్పాటు చేయనున్న బాపూజీ విగ్రహ నిర్మాణానికి తనవంతు సహాయంగా సంకూరి జయ ప్రకాష్ మంగళవారం కొండా లక్ష్మణ్ బాపూజీ ఫౌండేషన్ కు రూ.1,01,116 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేశారని తెలిపారు. నారాయణగూడలోని పద్మశాలి హాస్టల్ స్థాపన ద్వారా అనేక మంది పేద విద్యార్థులు చదువుకుని దేశ, రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పున్న గణేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, కోశాధికారి జెల్ల జగన్నాథం సహా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సౌభాగ్య లక్ష్మికి అరుదైన గౌరవం

**జాతీయ మహిళా సదస్సుకు అంగడి రాయచూర్ సర్పంచ్‌కి ఆహ్వానం**



**కొడంగల్, (జనంసాక్షి):** ఉన్నత చదువు చదివి ఉద్యోగం కోసం వేచి ఉండ కుండా ప్రజా సేవకురాలిగా ఉండాలనే సంకల్పంతో కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన మహిళా సర్పంచ్ కి అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వయోస్తున్న కొడంగల్ నియోజకవర్గానికి చెందిన మహిళా సర్పంచ్ కి జాతీయ మహిళా సదస్సుకు హాజరు కావడానికి ఆహ్వానం అందింది. జాతీయ మహిళా సదస్సుకు అంగడి రాయచూర్ సర్పంచ్ కుమ్మరి సౌభాగ్యలక్ష్మి ఎంపికయ్యారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరిం చుకుని ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ మహిళా సదస్సులో అంగడి రాయచూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ కుమ్మరి సౌభా గ్యలక్ష్మి పాల్గొననున్నారు. కేంద్ర ప్రభుత్వము నుంచి సమాచారం అందగానే తను ఢిల్లీ చేరుకోవడం జరిగింది.ఈ జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుండి 16 మంది మహిళా సర్పంచులను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయగా వికారాబాద్ జిల్లా తరపున కొడంగల్ మండలానికి చెందిన అంగడి రాయ చూర్ గ్రామ సర్పంచి సౌభాగ్య లక్ష్మి కూడా ఉన్నారు .మహిళ ప్రజాప్రతినిధుల జాతీయ సదస్సుకు రాష్ట్రపతి వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొననున్నారు. తమ గ్రామ సర్పంచ్ ఈ సదస్సుకు హాజరైనందుకు గ్రామస్తులు సంబం ధించిన అధికారులు, మండల, జిల్లా స్థాయి నాయకులు అందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## వెంకటాపూర్ సర్పంచ్ అర్చనఅజయ్ రెడ్డి
## వెంకటాపూర్లో పారిశుధ్య కార్యక్రమాలు



**మొయినాబాద్, (జనంసాక్షి):** పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వెంకటాపూర్ సర్పంచ్ అర్చనఅజయ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పరిసరాల పరిశుభ్రతలో భాగంగా పాఠశాల ఆవరణలో గ్రామానికి మంచినీరు అందించే మినీట్యాంక్ను బ్లీచింగ్ పౌండర్తో శుభ్రం చేయించారు. అందులో ఉన్న మురికి నీటిని మోటర్ పంపు ద్వారా ఇంకుడు గుంతలోకి వదిలారు. పాఠశాలలోని ముళ్లపొదలు, చెత్తచెదారాలను తొలగించారు. ఆమె మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చేస్తారని దాని కంటే మన పనులను మనం నిర్వహించుకుంటే ఎంతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ముఖ్యంగా ప్రజలు త్రాగే మంచినీరు శుద్ధి చేసుకొని తాగాలని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేద్దామని గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలందరూ సహకరించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి ఎస్ హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన జానకి రాంరెడ్డి



**తలకొండపల్లి (జనంసాక్షి):** ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు ఉత్తర్వుల మేరకు తలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు ఎట్టకేలకు కొత్తగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ పోస్టును కేటాయించారు.దీంతో ఆమనగల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జానకి రాంరెడ్డి,ని బదిలీ చేసి,తలకొండపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నియమించారు.బుధవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్‌ఓగా జానకి రాంరెడ్డి పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు.ఏ సందర్భంలోనైనా ప్రజలు తమ సమస్యలను నిర్భయ ంగా పోలీసులకు చెప్పవచ్చునని సూచించారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆసాంఘిక కార్యకలాపాలు ,పేకాట, గుట్కా,గంజాయి,అక్రమ బెల్ట్ షాపులు పై ఉక్కుపాదం మోపనున్నట్లు తెలిపారు.దీనికి మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ

**కొడంగల్, (జనంసాక్షి):** అమ్మ నాన్న ఫౌండేషన్ కొడంగల్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అంగడి రాయచూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా పౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుంచి ఫౌండేషన్ విద్యార్థులకు అనాధలకు ఎంతమందికి అండగా నిలబడుతూ సేవా కార్యక్రమాలు చేస్తా ఉంది. అందులో భాగంగా ఈ యొక్క విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఒక గొప్ప స్థాయికి వెళ్లాలని ఫౌండేషన్ కుటుంబ సభ్యులు కోరుకోవడం జరిగింది. తమవంతు సహాయంగా 55 మంది విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కుటుంబ సభ్యులు ఊరి పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొనారు.



# మార్చి 15న ఓయూలో మాల విద్యార్థి, ఉద్యోగ, అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం

## ఓయూలో పోస్టర్ ఆవిష్కరణ



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** మాల విద్యార్థి, ఉద్యోగ, అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనాన్ని స్టూడెంట్ జేఏసీ, ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ (అంసా) ఆధ్వర్యంలో మార్చి15న ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మాదాసు రాహుల్ రావు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మందాల భాస్కర్, మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని మాల సామాజిక వర్గ అభివృద్ధి కోసం, అన్ని రంగాల్లో తమ ఉనికిని చాటుకోవడానికి ఈ వేదికను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రాజకీయ సిద్ధాంతాలు ఏవైనా నీలి జెండా నుండి ఎర్ర జెండా వరకు, ఆర్ఎస్‌యూ నుండి ఆర్ఎస్ఎస్ వరకు ఉన్న మాల జాతి బిడ్డలందరూ ఒకే తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాలలో మాల యువతను ఉన్నత శిఖరాలకు చేర్చేలా విధివిధానాల రూపకల్పన చేస్తామన్నారు. రాజకీయ రంగంలో మాలల వాటాను, ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేసే దిశగా పోరాట కార్యాచరణ తయారు చేయనున్నట్లు తెలిపారు. మాల జాతి మేధావులు, ప్రొఫెసర్లు, ఉద్యోగుల అనుభవాలను, సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. జాతి అభివృద్ధి కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పులునిచ్చారు. తమ ఆలోచనా విధానం మాల జాతి పురోగతికి తోడ్పడేలా ఉండాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిటీ ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించి, పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనానికి ఉద్యోగులు, మేధావులు, విద్యార్థులు, ప్రొఫెసర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంసా ఓయూ ప్రెసిడెంట్ నామ సైదులు, ప్రొఫెసర్ నవీన్ సొడా, అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉదయ్, సేపూరి ప్రణయ్, మోహన్ బట్టపోతుల, గ్రేటర్ హైదరాబాద్ జేఏసీ ప్రెసిడెంట్ బత్తుల రమేష్, ఓయూ ప్రెసిడెంట్ దాసరి రవి, అరుణ్ నంద, బత్తుల దిలీప్, అనీష్ వర్మ, పురమా మహేష్, అంజిబాబు, నరేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి..... యువనేత జోగుల ఎబినైజర్

## బుయ్యని సోదరుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక
## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పార్టీ కండువ కప్పి సాదర ఆహ్వానం



**తాండూరు (జనంసాక్షి):** యువనేత జోగుల ఎబినైజర్ తిరిగి తన సొంతగూ టికి చేరుకున్నారు. గతంలో ఎన్ఎస్‌యుఐ వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ గా క్రియాశీలకంగా పనిచేసి, కొన్ని అనివార్య కారణాల వల్ల బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎబినైజర్, మంగళవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే జోగుల ఎబినైజర్ కుపార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జోగుల ఎబినైజర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీలో యువతకు ఏమాత్రం ప్రాధాన్యత లేదని విమర్శించారు. యువతను కేవలం వాడుకుని మోసం చేస్తు న్నారని, అక్కడ ఆత్మగౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే యువతకు గుర్తింపు, భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకంతోనే తిరిగి తన పాత గూటికి వచ్చానని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీలు వేసే ఎత్తుగడలను దీటుగా ఎదుర్కొంటామని ఎబినైజర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల కుట్రలను, అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టేందుకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామన్నారు. విపక్షాల ప్రతి వ్యూ హానికి మా వద్ద బలమైన ప్రతివ్యూహం సిద్ధంగా ఉంది, అని ఆయన పేర్కొన్నారు.

# పరిశుభ్రత పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకుంటాం

## అలియాబాద్ మున్సిపల్ కమీషనర్ చంద్ర శేఖర్



**శామీర్ పేట్, (జనంసాక్షి):** ప్రజాపాలన– ప్రగతి పాలన లో భాగంగా బుధవారం తుర్కపల్లి వార్డులో హోటల్స్ ను కమీషనర్ చంద్రశేఖర్, చైర్మన్ శిరిష కృష్ణారెడ్డి లు సిబ్బందితో కలిసి తనిఖీ లు చేసి పరిశుభ్రత పాటించని తుర్కపల్లిలో 2, మజీద్ పూర్‌లో 1 హోటల్స్ కి 30,000 రూపాయల జరిమానా విధించారు.ఆలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హోటల్స్ వారు పరిశుభ్రత పాటించాలని కమిషనర్ సూచించారు.తుర్కపల్లి తండాలో పారిశుధ్య పనులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్, కౌన్సిల్లర్లు,ఇంచార్జి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ ఆర్ ఓ వేణుగోపాల్ , ఇంచార్జ్ ఆర్ఐ విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# మతసామరాస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, (జనంసాక్షి):** రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. మతసామరాస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు అని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, కౌన్సిలర్ బండారి శైలజాఆగిరెడ్డి ఆధ్వర్యంలో ముస్లీంలకు కెజిఆర్ గార్డెన్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా ప్రజా పాలన అందిస్తుం దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం కోసం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీ వల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వాదించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ప ర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి, పైండ్ల మధుసుధన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, మున్సి పాల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ పెంట య్యగౌడ్, వైస్ చైర్మన్ బి.రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ సర్పంచ్లు వి. ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, చేవెళ్ల జామా మాజీ ద్ కమిటీ సభ్యులు ఆక్బర్, మొహమ్మద్ హాజీ, మహమ్ముద్, అమ్మద్, రహ్మాన్, ఖాజా, మషియో ద్దిన్, లియాకత్, పైమీద్, యూసుబ్, ఖాజాపాషా, నాయకులు, మైనార్జీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



# ఇన్స్ట్ సో ఒలింపియాడ్ లెవెల్ 2 లో శేరిలింగంపల్లి శ్రీ చైతన్య ప్రభంజనం



**శేరిలింగంపల్లి, మార్చి 11 (జనంసాక్షి) :** జనవరి 2026 లో నిర్వహించిన ఇన్స్ట్ సో లెవల్--2 కి సంబంధించి వెలువడిన ఫైనల్ ఫలితాలలో శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచి అద్భుత విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ వాణిప్రసాద్ పలు విషయాలను పంచుకున్నారు. పాఠశాల నుండి మొత్తం 208 మంది విద్యార్థులు వివిధ ఒలింపియాడ్ విభాగాలలో సెలెక్షన్ సాధించడం జరిగిందన్నారు. ఈ ఫలితాలలో భాగంగా 1 గ్రాండ్ ప్రైజ్, 1 ఫస్ట్ ప్రైజ్, 2 సెకండ్ ప్రైజ్‌లు, 2 థర్డ్ ప్రైజ్‌లు, 3 ఫోర్త్ ప్రైజ్‌లు, 3 ఫిఫ్త్ ప్రైజ్‌లు, 12 స్పెషల్ ప్రైజ్‌లు, 72 కన్సొలేషన్ ప్రైజ్‌లు సాధించగా మొత్తం 123 గోల్డ్ మెడల్స్ ని తమ పాఠశాల విద్యార్థులు సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. ఇందులో భాగంగానే తాము ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ప్రతిభావంతులకు బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులలో రియాన్షిక (3వ తరగతి) గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్, . సాయి ఐశ్వర్య (6వ తరగతి)ఫస్ట్ ప్రైజ్‌గా ట్యాబ్ ను అందుకున్నట్లు ప్రిన్సిపల్ వాణిప్రసాద్ వివరించారు. అందుకున్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం , ఉపాధ్యాయుల మార్గదర్శకతవల్లే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. పాఠశాలల ఏజిఎం శివరామకృష్ణ విజేతలను అభినందిస్తూనే విద్యార్థులు ఒలింపియాడ్ పరీక్షల్లో మరింత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని అభిప్రాయపడ్డారు.

రీజనల్ ఇంచార్జ్ హరికృష్ణ పిల్లనుద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి విజయాలు ఎన్నో సాధించి తల్లి తండ్రులకు, పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, డీన్ రాజేష్, ఐకాన్ ఇంచార్జి సృజన, ఐపీఎల్ ఇంచార్జి సంతోష్, ప్రైమరీ ఇంచార్జి మాధవి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అల్లవాడ గ్రామంలో విద్యుత్ అంతరాయం



**చేవెళ్ల, (జనంసాక్షి):** చేవెళ్ల మండలంలోని అల్లవాడ గ్రామంలో తరుచు విద్యుత్ అంతరాయం ఏర్పాడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం గ్రామస్తులందరు చేవెళ్ల విద్యుత్ కార్యాల యానికి చేరుకుని ఏఈ రాజేందర్ కు వినతి ప్రతం అందించారు. ఈసం దర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. అల్లవాడ గ్రామంలో విద్యుత్ వైర్లు, స్తంబాలు ఒరిగిపోయాయన్నారు. గ్రామంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో ఎవ్వరికి తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు. విద్యుత్ అంతరాయం వల్ల ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురి అవుతున్నారని చెప్పారు. గ్రామంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తామని ఏఈ రాజేందర్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# వరయాంజాల్‌లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేసిన ధాత



**శామీర్ పేట్, మార్చి 11(జనంసాక్షి):** గ్రేటర్ మల్కాజ్ గిరి కార్పొరేషన్ పరిధిలోని దేవరయాంజాల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్ అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి ,రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మారెడ్డి , సామాజిక సేవకుడు బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు రాబోయే బోర్డు పరీక్షలను శ్రద్ధతో రాసి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు,తమ తల్లి దండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గత పది సంవత్సరాలుగా బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి తమ తండ్రి బర్రెంకబాయి దేవేందర్ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు,జామెట్రీ సెట్స్ పంపిణీ చేస్తూ వస్తున్నారు.ఈ ఏడాది కూడా అదే విధంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు , అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సహాయం చేస్తూ ప్రోత్సహిస్తు న్నందుకు పాఠశాల యాజమాన్యం బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ నాయక్,రమేశ్ చంద్ర, శ్రీనివాస్, శశిరేఖ, మంజులత,నిర్మల,జ్యోతి, నాగమణి పాల్గొన్నారు.

# అంబర్‌పేట్ త్వరలో రోడ్డు, డ్రైనేజ్ పనులు ప్రారంభం



**అంబర్ పేట్ (జనంసాక్షి):** అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని బాపూనగర్ కాలనీలో చాలా కాలంగా నిలిచిపోయిన సిసి రోడ్డు , డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని అధికారులు వెల్లడించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను త్వరితగతిన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. బుధవారం తాజా మాజీ కార్పొరేటర్ విజేయ్ కుమార్‌తో కలిసి కాలనీలో పర్యటించిన అధికారులు రోడ్లు మరియు డ్రైనేజ్ పనులు చేపట్టాల్సిన ప్రాంతాలను పరిశీలించారు. కాలనీలోని పలు వీధుల్లో రోడ్లు దెబ్బతినడం, డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంద ర్భంగా అధికారులు స్పందిస్తూ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించి గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కాలనీలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజ్ లైన్ పనులను కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్లు , డ్రైనేజ్ సమస్యలు పరిష్కారమైతే కాలనీలో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజలకు చాలా ఉపశమనం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. పనులు ప్రారంభమైన తర్వాత వేగంగా పూర్తి చేసి కాలనీవాసులకు మెరుగైన సదుపాయాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వేం నరేందర్రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల, మార్చి 11 (జనంసాక్షి):** రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరందర్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ నగరంలో వేం నరేందర్రెడ్డికి పూల బొక్కెను అందించి హర్షిక శుభాకాంక్షలు ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు.

# మున్సిపాలిటీలోని విద్యార్థులు, రైతులు, ప్రజలకు తగినంతా బస్సులు వెయ్యాలి : హైమారెడ్డి



**శామీర్ పేట్, (జనంసాక్షి):** మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు హైమారెడ్డి శామీర్ పేట్ డివిజన్ హకింపేట్ బస్ డిపో మేనేజర్ శ్రీమతి సరితా దేవిని కలిసి శామీర్ పేట్ డివిజన్ పరిధి లోని గ్రామాల్లోని విద్యార్థులు, రైతులు, గ్రామ ప్రజలు బస్సుల కొరతతో పడుతున్న ఇబ్బందులు తక్షణమే పరిష్కరించాలని వినతిపత్రం అంద జేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మరాశి పేట్ మాజీ ఎంపీటీసీ ఇందిరా రెడ్డి , రమేష్ అంబటి, మహిళా శక్తి ట్రెజరర్, రమ్య,రజిని , వైష్ణవిలు పాల్గొన్నారు.

# బీసీ సమాజం ఐక్యత కోసం ముందుండి పోరాటం కొనసాగిస్తానని.. గోగికార్ శివకుమార్

**కాప్రా, (జనంసాక్షి) :** బీసీ సమాజం ఐక్యత కోసం ముందుండి పోరాటం కొనసాగిస్తానని బీసీ హక్కుల పోరాట నాయకుడు, బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకుడునాగోగికార్ శివకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా సమాజం ఐక్యత కోసం నేను ముందుండి పోరాటం కొనసాగిస్తాను.18 న అక్టోబర్ 2025న నిర్వహించిన బీసీ బంద్ సందర్భంగా కాప్రా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న సంఘటనను ఆధారంగా తీసుకొని కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో నా పైౖ,నా టీం పై కేసు నమోదు చేయడం జరిగింది. బీసీ సమాజం న్యాయమైన హక్కుల కోసం జరిగిన శాంతియుత ఉద్యమంలో పాల్గొన్నందుకు కేసు నమోదు కావడం బాధాకరం. అయినప్పటికీ బీసీల హక్కుల కోసం జరిగే పోరాటంలో ఎన్ని కేసులు వచ్చినా, ఎన్ని సంవత్సరాలు అయినా నేను వెనక్కి తగ్గను. బీసీ సమాజం ఐక్యత కోసం నేను ముందుండి పోరాటం కొనసాగిస్తాను. నా కేసుకు పూర్తి న్యాయ సహాయం అందిస్తున్న బీసీ న్యాయవాదులకు . ఆయన కృతజ్ఞతలు.



# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమస్యలపై సమీక్ష



**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి):** జిల్లేడు చౌదరిగుడా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజల సమస్యలపై ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ త్రాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ఉగాది రోజు ప్రారంభించే ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీర్ జయశ్రీ. షేక్ కాజా. హౌసింగ్ ఏఈ శివతేజ. ఎంపీ ఓ హనుమంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నేడు వికారాబాద్‌కు సీఎం రాక

### హాజరు కానున్న స్పీకర్ మంత్రులు ఎమ్మెల్యేలు

**వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 11 (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా కేంద్రానికి గురువారం నాడు రానున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు మెంబర్లు కౌన్సిలర్లు చైర్పర్సన్లు చైర్మన్ ల ఒక్కరోజు శిక్షణ శిబిరాన్ని ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు ఐటీ టెక్స్టైల్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరుకానున్నారు. వీరితోపాటు ఎంపీ ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు హాజరవుతారు.

## రాజ్యసభకు ఎన్నికైన వేమ్ నరేందర్ రెడ్డికి

## ఉప్పల్ ప్రాంత కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

### మాజీ నగర సభ్యురాలు మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**ఉప్పల్ మార్చి 11 (జనంసాక్షి):** రాజ్య సభ సభ్యునిగా ఎన్నికైన వేమ్ నరేందర్ రెడ్డిని ఉప్పల్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ మాజీ నగర సభ్యురాలు మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు నరేందర్ రెడ్డిని కలిసి పూలతో అభినందనలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించి పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ప్రజా సేవకు కట్టుబడి పనిచేసే నాయకుడని, ఆయన రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన మరింతగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య గుప్తా, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, తుమ్మల దేవి రెడ్డి, డిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడ - కర్నూలు రైలు ఈ నెల 31 వరకు రద్దు




**కాచిగూడ (జనంసాక్షి):** నగరం నుంచి కర్నూలు వెళ్లే ప్రయాణికులకు ముఖ్య సమాచారం. నిర్వహణ పనుల కారణంగా కాచిగూడ -- కర్నూలు మధ్య నడిచే రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే అధికారుల ప్రకటన ప్రకారం కాచిగూడ నుంచి కర్నూలుకు వెళ్లే రైలు (17435), అలాగే కర్నూలు నుంచి కాచిగూడకు వచ్చే రైలు (17436) ఈ నెల 31వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ తెలిపారు. రైల్వే మార్గంలో నిర్వహణ పనులు చేపట్టడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నా రు. కర్నూలు వెళ్లే ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ రైళ్లను ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎంసి పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ శశి రేఖ



**శామీర్ పేట, మార్చి 11(జనంసాక్షి) :** ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మూడు చింతలపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మోర్సుభాయి శశి రేఖ సూచించారు. బుధవారం మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కొల్తూరు వార్డులో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ తో కలిసి శ్రమదానం లో భాగంగా రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను పాటించకుండే వ్యాధుల బారిన పడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉషా, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గౌతమి, రాజేశ్వర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, వార్డ్ కౌన్సిలర్లు జి మహేశ్వరి, జి జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ ఎం. రాంరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## గోల్నాక చెరువులో కలియతిరిగిన ఎమ్మెల్యే

## ప్రజల సమస్యలు తెలుసుకున్న ఈస్ట్ సర్కిల్ కమిషనర్



**అంబర్‌పేట్ (జనంసాక్షి):** గోల్నాక డివిజన్ పరిధిలోని తులసి నగర్ ప్రాంతంలో ఉన్న చెరువు వద్ద స్థానిక సమస్యలను పరిశీలించేందుకు అధికారు లు, ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాల్లో నెల కొన్న పరిస్థితులను పరిశీలిస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచనలు చేశారు. చెరువు వద్ద పారిశుధ్యం, మురుగు నీటి సమ స్యలు, స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ సర్కిల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలి పారు. చెరువు అభివృద్ధి పనులు త్వరలో చేపట్టాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రాంతీయ నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు

## వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

### నవాబ్ పేట్ మండల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీప్రియ



**నవాబ్ పేట్ మార్చి 11(జనంసాక్షి):** పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని నవాబ్ పేట్ మండల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీప్రియ అన్నారు. నవాబ్ పేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో గ్రామస్తులతో కలిసి పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం బుధవారం మండల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీప్రియ ఘనంగా ప్రారంభించి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పశుసంపదను కాపాడుకో వడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవిలో పశువులకు సోకే వ్యాధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పశువులకు ఎలాంటి జబ్బు చేసినా వెంటనే పశు వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ ,చంద్రయ్య,విట్టల్ యాదవ్, గోవర్ధన్,వెంకటయ్య,అసిస్టెంట్స్ విశ్వనాథ్, అనంతయ్య, పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై అధికారుల నిర్లక్ష్యం

### చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నార్సింగ్ సర్కిల్ పరిధిలోని మణికొండ ప్రాంతలో అక్రమ కట్టడాల నిర్మాణాల జోరు రోజురోజుకు పెరుగుతోంది. అల్కాపురి టౌన్షి ప్‌లో కనీస సెట్‌బ్యాక్స్ లేకుండా ప్రధాన రహదారిపై అదనపు అక్రమ అంత స్తులను నిర్మిస్తూ భవనాలు నిర్మిస్తున్నప్పటికీ అధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపిస్తున్నారు. పేదలు చిన్న ఇల్లు నిర్మించాలన్నా అనేక నిబం ధనలు చూపే అధికారులు, ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాలపై మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తున్నదని స్థానికులు అంటున్నారు. కొంతమంది అధికారులు కాసుల కక్కుర్తితో అక్రమ కట్టడాలకు ప్రోత్సహి స్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి నిబంధనలు అతిక్రమించి నిర్మించిన అదనపు అంతస్తులను వెంటనే కూల్చివేసి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

### సైబర్ నేరలపై అప్రమత్తంగా ఉండాలి
### కొడంగల్ ఎస్ఐ సత్య నారాయణ



**కొడంగల్ ,మార్చి 11 (జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో ఈరోజు కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సైబర్ సెక్యూరిటీ, డ్రగ్ అవేర్ నెస్ మరియు రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్.ఐ శ్రీ.సత్యనారాయణ హాజరై వివిధ వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు సైబర్ మోసాల పట్ల ముఖ్యంగా ఎ.పి.కె ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. అదేవిధంగా హెల్మెట్, సీటు బెల్టు ధరించడం తప్పనిసరి అన్నారు. డ్రంకెన్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, డా.ఆర్. శ్రీనివాస్, డా. ఇ. సోమ్లా, డా. రమేష్ బాబు,అధ్యాపకేతర సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## భయం వీడండి..సమయం వృధా

## చేయకండి..పరీక్షలు ప్రశాంతంగా రాయండి

- **10వ తరగతి విద్యార్థులకు మేముసైతం కార్యక్రమం ద్వారా అవగాహన**



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాకంచెర్ల పెంటన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేము సైతం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంఈవో,ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ స్కిల్ మోటివేటర్ సేవక్ కుమార్ చేత వార్షిక పరీక్షలు ఏ విధంగా పాస్ కావాలి జీవితంలో అనుసరించాల్సిన విషయాలపై మోటివేషన్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేవక్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మొదటగా భయం వీడండి, సమయం వృధా చేయకండి,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని,ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులు మీపైన చూపిస్తున్న బాధ్యత,ప్రేమను విస్మరించరాదని వారి కోరికలు తీర్చడానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పదవ తరగతి పాస్ కావడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సమాజంలో ఒక మంచి స్నేహితుడిని పొందాలని,ఉన్నతమైన మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. పదవ తరగతి పాస్ అయిన అనంతరం విద్యార్థులు తమకు ఇష్టమైన సబ్జెక్టును మాత్రమే ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ పొందాలన్నారు. ఇష్టమైన సబ్జెక్టు చదవడం ద్వారా భవిష్యత్తులో రాణించగలుగుతారన్నారు. మేము సైతం కార్యక్రమం ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాకంచెర్ల పెంటన్నను జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్,ఎంఈవో హరిలాల్ తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,గ్రామ సర్పంచ్ వీరేశలింగం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

